RNI No.: TELTEL/2023/90269

# తెలంగాణ షాన్

ప్రతి పదం ప్రజల పక్షం

తెలుగు దిన పత్రిక

# TELANGANA SHAAN

Telugu Daily

విలేకరులు కావలెను

తెలంగాణ షాన్

తెలుగు దినపత్రిక

నందు రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ ఇన్చార్జ్‌లు
మండలాల వారిగా విలేకరులు కావలెను

ఆసక్తి గల యువతీ యువకులు

సంప్రదించవలసిన మొబైల్
నెంబర్: 99637 08331

| Malkajgiri | Volume: 3 Issue: 250 | Tuesday, January 20, 2026 | Editor: RAMANCHARLA SRIKANTH | Pages: 4 | Rs. 4/- |
|---|---|---|---|---|---|
| మల్కాజిగిరి | సంపుటి : 3 సంచిక : 250 | మంగళవారం, జనవరి 20, 2026 | ఎడిటర్: రామన్‌చర్ల శ్రీకాంత్ | పేజీలు : 4 | వెల : రూ.4 /- |

## మేడారంలో వనదేవతల గద్దెలు ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి





వరంగల్, జనవరి 19:తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మేడారం పర్యటనలో భాగంగా రెండో రోజు సోమవారం ఉదయం వనదేవతలను దర్శించుకున్నారు. మంత్రులతో కలిసి ఇటీవల సుమారు 101 కోట్ల రూపాయలతో ఆధునీకరించిన సమ్మక్క-సారలమ్మ గద్దెల ప్రాంగణాన్ని, నూతనంగా ఏర్పాటు చేసిన పైలాన్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం వనదేవతల గద్దెల వద్ద తొలి మొక్కు సమర్పించిన సీఎం, తన మనవడితో కలిసి తులాభారంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తిశ్రద్ధలతో కుటుంబ సమేతంగా అమ్మవార్లను దర్శించుకుని, రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. మొక్కులలో భాగంగా ముఖ్యమంత్రి తన బరువుకు సమానమైన 68 కిలోల బెల్లాన్ని (నిలువెత్తు బంగారం) వనదేవతలకు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుంభమేళా తరహాలో మేడారం జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని, గిరిజన సంస్కృతికి అద్దం పట్టేలా అభివృద్ధి పనులను పూర్తి చేశామని వెల్లడించారు. మేడారం పర్యటన ముగించుకున్న అనంతరం, పెట్టుబడుల సేకరణ లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నేరుగా స్విట్జర్లాండ్?లోని దావోస్ పర్యటనకు బయలుదేరారు.

## ప్రతి ఆస్పత్రిలో కీమోథెరపీ సెంటర్లు

### నాగర్‌కర్నూల్‌లో పర్యటనలో మంత్రి దామోదర రాజనర్సింహ

నాగర్‌కర్నూల్, జనవరి 19:అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ.. నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, పాలమూరు ఇంచార్జి మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామాభివృద్ధిలో భాగంగా రూ. 13 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేసరి సముద్రం చెరువు మినీ ట్యాంక్ బండ్ పై ఎండబెట్ల వద్ద నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి, సీసీ రోడ్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరగతి గదుల పనులకు శంకుస్థాపనలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని ఎండబెట్లలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం పెద్దఎత్తున చర్యలు చేపడుతోందని రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడాలనే లక్ష్యంతో గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడాలనే లక్ష్యంతో రూ. 10 కోట్ల వ్యయంతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. అంతర్గత రహదారులు మెరుగుపడేందుకు రూ. 2 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ,



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ. 1 కోటి 5 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన తరగతి గదులను ప్రారంభించామని తెలిపారు. ఈ అభివృద్ధి పనులన్నీ పూర్తయితే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని మంత్రి పేర్కొన్నారు. ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### కాళేశ్వరం పీసీ ఘోష్ కమిషన్

## రిపోర్ట్‌పై విచారణ వాయిదా



హైదరాబాద్, జనవరి 19: కాళేశ్వరం పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. కాళేశ్వరంలో జరిగిన అక్రమాలు, అవినీతి ఆరోపణలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టును సవాలు చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ చీఫ్ సెక్రటరీ ఎస్కె జోషి, సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన పిటిషన్లపై సోమవారం హైకోర్టు విచారణ జరిపింది. కేసీఆర్, హరీష్ రావ్ తరఫున సుప్రీం కోర్టు సీనియర్ కౌన్సిల్ సుందరం వాదనలు వినిపించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కౌంటర్ దాఖలు చేసింది. ప్రభుత్వ కౌంటర్‌కు పిటిషనర్లు రిప్లై ఫైల్ చేశారు. రిప్లైకు ప్రభుత్వం రిటన్ సబ్మిషన్ ఇచ్చేందుకు సమయం కావాలని హైకోర్టును అడ్వకేట్ జనరల్ కోరారు. ఫిబ్రవరి 20లోపు లిఖితపూర్వకమైన సబ్మిషన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు.. తదుపరి విచారణను ఫిబ్రవరి 25కు వాయిదా వేసింది. అప్పటి వరకు పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు స్పష్టం చేసింది.

### ఆందోళన బాటలో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు..

## ఈ నెల 21 బస్ భవన్ ఎదుట ధర్నా

హైదరాబాద్,జనవరి 19:తమ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు ఆందోళన బాట పట్టబోతున్నారు. ఈ నెల 21 వ తేదీన బస్?భవన్ ఎదుట బైఠాయించబోతున్నట్లు ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సారథ్య కమిటీ రాష్ట్ర ప్రతినిధి పట్టాభి లక్ష్మయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా రిటైర్ అయిన ఉద్యోగులకు సెటిల్?మెంట్ బకాయిలు ఇవ్వకుండా ఆర్టీసీ యాజమాన్యం తమను ఇబ్బందులకు గురి చేస్తోందని అన్నారు. గత ఆరు నెలలుగా మా ఇబ్బందులను మేనేజ్?మెంట్?కు తెలియజేసినా కనీసం స్పందించడం లేదని ఆరోపించారు. ఇక చేసేదేమీ లేక తప్పని పరిస్థితుల్లో మా బకాయిల సాధన కోసం ఆందోళన బాట పడుతున్నామని తెలిపారు. జనవరి 21న



బస్ భవనచవతీతీచ దుట మధ్యాహ్నం 12 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బైఠాయించి తమ ఆందోళన వ్యక్తం చేస్తామన్నారు.

### ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసులో కీలక పరిణామం

### కోర్ట్ ధిక్కరణ కేసులో తెలంగాణ

## స్పీకర్‌కు సుప్రీం కోర్ట్ నోటీసులు

### తదుపరి విచారణ ఫిబ్రవరి 6 కు వాయిదా

హైదరాబాద్,జనవరి 19:ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. కోర్ట్ ధిక్కరణ కేసులో తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు సుప్రీం కోర్ట్ నోటీసులు జారీ చేసింది. బీఆర్ఎస్ ఫిరా యింపు ఎమ్మెల్యే అనర్హత కేసులో స్పీకర్ కోర్ట్ ఆదేశాలను ధిక్కరించారని బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సుప్రీం కోర్ట్ ను ఆశ్రయించారు. ప్రధాన పిటిషన్ తో ట్యాగ్ చేసిన సుప్రీం కోర్టు.. ఈ కేసులో కేటీఆర్ వేసిన పిటిషన్ తో మహేశ్వర్ రెడ్డి పిటిషన్ ధర్మాసనం ట్యాగ్ చేసింది. తదుపరి విచారణ ఫిబ్రవరి 6కు వాయిదా వేసింది. ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ తీర్పు వెలువరించారు. ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని స్పష్టం చేస్తూ అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. అయితే ఈ నిర్ణయంపై అభ్యంతరాలు వ్యక్తమవడంతో విషయం సుప్రీంకోర్టు వరకు చేరింది. గత విచారణ సందర్భంగా స్పీకర్ నాలుగు వారాల్లోగా కోర్టు ధిక్కార పిటిషన్‌పై సమాధానం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అలాగే స్టాండింగ్ కౌన్సిల్ ద్వారా స్పీకర్‌కు నోటీసులు జారీ చేయాలని పేర్కొంది. ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకోవాల్సింది స్పీకరేనా? లేక కోర్టా అన్న కీలక ప్రశ్నలను కూడా ధర్మాసనం లేవనెత్తింది. తెలంగాణ ఎమ్మెల్యేల పిరాయింపు వ్యవహారంలో మూడు నెలల పాటు నిర్ణయం తీసుకోలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేశారు.




## నైనీ బొగ్గు గనుల టెండర్లపై సీబీఐ విచారణకు ఆదేశించాలి: హరీశ్‌రావు

హైదరాబాద్,జనవరి 19: నైనీ బొగ్గు గనుల టెండర్లపై సీబీఐ విచారణకు ఆదేశించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. భాజపా, కాంగ్రెస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ఆరు గ్యారంటీలను పక్కన పెట్టి వాటాల కోసం కొట్టుకుంటున్నారని విమర్శించారు. ఔట్ సోర్సింగ్ సీఎంకు.. అసలైన కాంగ్రెస్ వాదులకు మధ్య వార్? నడుస్తోందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం మీడియాతో హరీష్ మాట్లాడుతూ.. సింగరేణి టెండర్లలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి మధ్య వాటాల పంచాయితీ నడుస్తోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. అందుకే ఐఏఎస్, జర్నలిస్టులను బలి పశువులను చేస్తున్నారని ఆయన ఆరోపణలు గుప్పించారు. మేడారం టెండర్లలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కొండా సురేఖ మధ్య పంచాయితీ జరగలేదా అని మాజీ మంత్రి ప్రశ్నించారు. పొం గులేటి కంపెనీ టెండర్లు దక్కించుకున్నది నిజం కాదా అని నిలదీశారు హరీష్ రావు. మద్యం హోలోగ్రామ్ టెండర్లలో మంత్రి జూపల్లి కృష్ణారావు, రేవంత్ మధ్య వివాదం కాలేదా అని అడిగారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం మీడియాతో



హరీష్ మాట్లాడుతూ.. సింగరేణి టెండర్లలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి మధ్య వాటాల పంచాయితీ నడుస్తోందని సంచలన వ్యాఖ్యలు చేశారుఅంతేకాకుండా ప్రివ్యూ షోలకు రేట్ల పెంపులో మంత్రి కోమటిరెడ్డి, సీఎం రేవంత్ మధ్య పంచాయితీ లేదా అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. బీఆర్ఎస్ నేతలు, జర్నలిస్టులపై సిట్‌లు వేస్తారని.. మరి సీఎం, మంత్రుల మధ్య జరుగుతున్న అంశాల్లో సిట్ ఎందుకు వేయరని నిలదీశారు. సీఎంకు తెలియకుండా సిట్ వేశారంటే.. రేవంత్ ఫెయిల్ అయినట్టే అంటూ హరీష్ రావు విమర్శలు గుప్పించారు.

## చిలీలో కార్చిచ్చు బీభత్సం.. అత్యవసర పరిస్థితి విధింపు




చిలీ :దక్షిణ అమెరికా దేశమైన చిలీలో కార్చిచ్చుప్రళయం సృష్టిస్తోంది. వేల ఎకరాల అడవిని దహించివేస్తూ మంటలు వేగంగా గ్రామాలకు విస్తరిస్తుండటంతో చిలీ ప్రభుత్వం ప్రభావిత ప్రాంతాల్లో 'ఎమర్జెన్సీ' ప్రకటించింది. ఎడతెరిపి లేకుండా వీస్తున్న గాలులు, తీవ్రమైన ఉష్ణోగ్రతల కారణంగా మంటలను అదుపు చేయడం అగ్నిమాపక సిబ్బందికి సవాలుగా మారింది. ఇప్పటికే వందలాది ఇళ్లు అగ్నికి ఆహుతవ్వ గా, అధికారులు వేల సంఖ్యలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.జనావాసాలను మంటలు చుట్టుముట్టడంతో ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకు సైన్యం రంగంలోకి దిగింది. అటవీ ప్రాంతాలకు సమీపంలో ఉన్న గ్రామాల ప్రజలు వెంటనే ఇళ్లు ఖాళీ చేయాలని హెచ్చరికలు జారీ చేశారు. ఆకాశమంతా దట్టమైన పొగ కమ్మేయడంతో విమాన రాకపోకలకు ఆటంకం కలుగుతోంది. పర్యావరణ వ్యవస్థకు భారీగా నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేసిన అధికారులు, బాధితులను ఆదుకునేందుకు అన్ని రకాల సహాయక చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

### ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్

## ఆరుగురు మావోయిస్టులు మృతి

బీజాపూర్, జనవరి 19:ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలోని ఉత్తర--పశ్చిమ ప్రాంతంలో భద్రతా బలగాలకు మరో భారీ విజయం లభించింది. భోపాలపట్నం--ఫర్సేగఢ్ సరిహద్దుల్లోని అటవీ, కొండ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో నేషనల్ పార్క్ ఏరియా కమిటీ ఇంచార్జ్ డీవీసీఎం దిలీప్ బెండ్జా సహా మొత్తం ఆరు మంది మావోయిస్టులు హతమయ్యారు. మృతుల్లో నలుగురు మహిళా మావోయిస్టులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు మావోయిస్టుల కదలికలపై అందిన పక్కా సమాచారంతో డీఆర్‌జీ బీజాపూర్, డీఆర్‌జీ దంతేవాడ, ఎస్‌టీఎఫ్, కోబ్రా బలగాలు (202, 206, 210 బెటాలియన్లు), సీఆర్‌పీఎఫ్ 214 బెటాలియన్‌కు చెందిన సంయుక్త బృందాలు జనవరి 17న ప్రత్యేక సర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ సందర్భం గా భద్రతా బలగాలు, మా వోయిస్టుల మధ్య జనవరి 17 ఉదయం నుంచి 18 సాయంత్రం వరకు మధ్య మధ్యలో తీవ్ర కాల్పులు జరిగాయి. ఎన్‌కౌంటర్ అనంతరం ఘటనాస్థలంలో నిర్వహించిన గాలింపుల్లో డీవీసీ ఎం దిలీప్ బెండ్జా (రూ. 8 లక్షల రివార్డు)తో పాటు ఏసీఎం మాడ్వీ కోసా, ఏసీఎం పాలొ పొడియం, ఏసీఎం లక్కీ మడ్కం, పీఎం జుగ్లో బం జామ్, పీఎం రాధా మేట్టా మృతదేహాలను గుర్తించారు. మృత మావోయి స్టులపై మొత్తం రూ. 27 లక్షల రివార్డు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.మృతుల వద్ద నుంచి రెండు ఏకే--47 రైఫిళ్లు, ఒక ఇన్సాస్ రైఫిల్,



రెండు 0.303 రైఫిళ్లు, ఒక కార్బైన్ సహా మొత్తం ఆరు ఆధునిక ఆయుధాలు, బీజీఎల్ లాంచర్, బీజీఎల్ సెల్స్, గోలీలు, పేలుడు పదార్థాలు, వైర్?లెస్ సెట్లు, స్కానర్, మావోయిస్టు సాహిత్యం, వర్దీలు, వైద్య సామగ్రి తదితర వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డీవీసీఎం దిలీప్ బెండ్జాపై బీజాపూర్ జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో 135కు పైగా కేసులు నమోదై ఉన్నాయని పోలీసులు తెలిపారు. గతంలో సాల్వేపల్లి హత్య, రాణిబోడలి క్యాంప్‌పై దాడి, కాండలపర్తి, చిన్నేకాకలేరు, అన్నాపూర్ టేకామేట ఎన్‌కౌంటర్లు, పీలూర్‌లో విద్యాదూత హత్య వంటి పలు కీలక ఘటనల్లో అతడు పాల్గొన్నట్లు వెల్లడించారు.

# తెలంగాణ షాన్

## సంపాదకీయం


# కాకలు తీరిన కమ్యూనిస్టు యోధుడు

భారత రాజకీయ రంగంలో అగ్రశేణి నాయకుల్లో ఒకరైన జ్యోతిబసు భారత స్వాతంత్ర్యోద్యమంలో, ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించారు. ఆయన భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సి స్టు) తొలితరం నాయకులు, మొదటి పోలిట్ బ్యూరో సభ్యులు. 23 సంవత్సరాలు వరసగా ఒకే రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా పనిచేసిన సుదీర్ఘ పాలనా అనుభవ శాలి. ప్రధాని కావడానికి అవకాశం వచ్చినా, పార్టీ నిర్ణయానికి కట్టుబడి పార్టీ ఆదేశానుసారం దూరంగా నిలిచి క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన నిబద్ధత కలిగిన ఆదర్శ నేత ఆయన. సీపీఎం కురువృద్ధుడు జ్యోతిబసు పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి 23 సంవత్సరాల పాటు విరామం లేకుండా ముఖ్యమంత్రిగా సేవలందించి చరిత్ర సృష్టించారు. పశ్చిమ బెంగాల్‌లో రైతాంగ కార్మికులను సమీకరించి రైతాంగ ఉద్యమాల్లో, పీడిత ప్రజల ఉద్యమాల్లో జ్యోతి బసుది పాత్ర మరువ లేనిది. దేశంలో గ్రామ పంచాయతీ వ్యవస్థ ను బలోపేతం చేసి భూ సంస్కర ణలు అమలు చేసి కౌలుదారు లకు, కార్మికులకు రక్షణ కల్పించిన రాష్ట్ర ప్రభుత్వంగా బెంగాల్‌ను తీర్చిదిద్దిన పాలనా సంస్కరణ వాది జ్యోతిబసు. 1914 జూలై 8న కోల్‌కత్తాలో బెంగాలీ మధ్యతరగతి కుటుంబం లో జ్యోతి బసు...నిశికాంత్ బసు, హేమలతా బసు దంపతులకు జన్మించారు. స్థానికంగా కలకత్తా (నేటి కోల్‌కత) లోనే జ్యోతి విద్యా భ్యాసం చేశారు. ప్రెసిడెన్సీ కళా శాలలో బసు తన డిగ్రీ పూర్తి చేశారు. ఉన్నత చదువుల కోసం 1935 లో ఇంగ్లాండు వెళ్లారు. అమ్నెస్టీ ఇంటర్నేషనల్ ప్రధాన కార్యదర్శి అగెస్ కాలమార్డ్, నిరసనలను అణిచివేయడానికి "త్వరిత విచారణలు, యాదచ్ఛిక ఉరిశిక్షలు" మళ్లీ ఉపయోగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. 2022లో జరిగిన ఉమెన్, లైఫ్, ఫ్రీడం ఉద్యమం తరువాత చోటుచేసుకున్న సామూహిక ఉరిశిక్షలను ఆమె గుర్తు చేశారు. దాదాపు సంపూర్ణ ఇంటర్నెట్ బ్లాక్‌ఔట్ కారణంగా హత్యలు, అరెస్టుల నిజమైన పరిమాణాన్ని నిర్ధారించడం అసాధ్యంగా మారింది. అశాంతి వ్యాప్తి మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. ఇరాన్‌లోని 31 ప్రావిన్సులన్నింటిలోనూ నిరసనలు చెలరేగాయి. 180కు పైగా నగరాల్లో వందలాది ప్రదర్శనలు నమోదయ్యాయి. ఇటీవలి వారాల్లో కనీసం 850 మంది మరణించారని, 2,300 మందికి పైగా అరెస్టయ్యారని హక్కుల సంఘాలు అంచనా వేస్తున్నాయి. బ్లాక్‌ఔట్ వల్ల కుటుంబాలు పరస్పరం సంబంధాలు కోల్పోయాయి. ఇదంతా జరుగుతుండగానే భద్రతా బలగాలు తమ దమన చర్యలను మరింత కఠినతరం చేశాయి. తాజా నిరసనలకు కారణం ఆర్థిక పతనం. ఇరానియన్ రియాల్ చరిత్రలో ఎన్నడూ లేని స్థాయికి పడిపోయింది. ద్రవ్యోల్బణం సుమారు 40 శాతానికి చేరింది. ఆహారం, ఇంధన ధరలు ఆకాశాన్నంటాయి. పెట్రోల్ ధరల పెంపు, చాలా వస్తువులపై సబ్సిడీ మారకపు రేట్ల రద్దు ఇవన్నీ అనేక కుటుంబాలను అంచుల దాకా నెట్టాయి. అయితే నిరసనలు త్వరలోనే ఆర్థిక అంశాలను దాటి, రాజకీయ దమనంపై ఉన్న కోపాన్ని ప్రతిబింబించాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘర్షణాత్మక ధోరణి అవలంభించారు. నిరసనలు కొనసాగించాలని ఇరానీయులను ప్రోత్సహిస్తూ, నిరసనకారులకు ఉరిశిక్షలు అమలు చేస్తే "తీవ్ర చర్యలు" తీసుకుంటామని తెహ్రాన్‌కు హెచ్చరించారు. ఇరాన్‌లో "గెలవాలి" అనేదే తన లక్ష్యమని ట్రంప్ చెప్పారు, వేగవంతమైన, బలప్రయోగాత్మక చర్యల సంకేతాలిచ్చారు. ఇంగ్లాండులో న్యాయ శాస్త్రంలో విద్యనభ్యసించే సమయంలో గ్రేట్ బ్రిటన్ కమ్యూ నిస్టు పార్టీ వైపు ఆకర్షితులై, రాజకీయాలపై ఆసక్తి పెంచు కున్నారు. 1938లో జవ హర్ లాల్ నెహ్రూ లండన్ పర్యటన సమయంలో సదస్సు నిర్వహణ బాధ్యతను జ్యోతి బసు తీసు కున్నారు సుభాష్ చంద్రబోస్ పర్యటన సమయంలో కూడా జ్యోతి బసు ఏర్పాట్లు చేసారు. 1940లో న్యాయశాస్త్ర విద్య పూర్తి చేసుకొని మిడిల్ టెంపుల్ వద్ద బారిస్టర్‌గా అర్హత సాధించి, అదే సంవత్సరంలో భారత దేశానికి తిరిగి వచ్చారు. 1944లో ట్రేడ్ యూనియన్ ఉద్యమాలలో పాలు పంచుకొని ఆ తరువాత యూని యన్ ప్రధాన కార్యదర్శి అయ్యారు. 1946లో తొలిసారిగా బెంగాల్ శాసనసభకు ఎన్నికయ్యారు. బి.సి. రాయ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమ యంలో శాసనసభలో ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. 1967లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఓడిపో వడంతో అజయ్ ముఖోపాధ్యాయ నేతృత్వంలోని ప్రభుత్వంలో 1967 నుండి 1969 వరకు పశ్చిమ బెంగా ల్ ఉప ముఖ్య మంత్రిగా వ్యవహ రించారు. 1972 లో రాష్ట్రంలో మళ్ళీ కాంగ్రెస్ గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేయగా, జ్యోతి బసు కూడా తన శాసనసభ స్థానంలో ఓటమి పాలైనారు. తర్వాత 1977 జూన్ 21 నుండి 2000 నవంబరు 6 వరకు నిరాటంకంగా జ్యోతి బసు వరుసగా 5 సార్లు ముఖ్య మంత్రిగా పని చేశారు. తద్వారా దేశంలో ఒక రాష్ట్రానికి అత్యధిక కాలం పాటు ముఖ్య మంత్రిగా కొనసాగిన రికార్డును కూడా జ్యోతి బసు నెల కొల్పారు. సి.పి.ఐ (ఎం) పోలిట్ బ్యూరో నిర్ణయం వల్ల 1996లో దేశ ప్రధానమంత్రి అయ్యే అవకాశాన్ని వదులు కున్నారు. 2000లో ముఖ్య మంత్రి పదవి నుండి వైదొలిగిన జ్యోతి బసు జనవరి 17, 2010న 96 సంవత్సరాల వయస్సులో మరణించారు.

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి:జనరల్ సెక్రెటరీ మంద లక్ష్మీనారాయణ

### -పుణ్యక్షేత్ర అభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి
### -జవహర్ నగర్ నరసింహ స్వామి దేవాలయ శోభను పెంచేందుకు రాజకీయ నాయకులు స్పందించాలి
### -ఆలయ పునర్నిర్మాణానికి ఉదారంగా విరాళాలు ఇవ్వాలని మంద లక్ష్మీనారాయణ పిలుపు






**తెలంగాణ షాన్, జనవరి 19:**
జవహర్ నగర్ సర్కిల్ పరిధిలోని చంద్రపురి కాలనీ (డివిజన్ 2) లో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు దాతలు, ప్రజాప్రతినిధులు తమ వంతు సహకారాన్ని అందించాలని ఆలయ అభివృద్ధి సొసైటీ జనరల్ సెక్రెటరీ మంద లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ?సోమవారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధానాంశాలు. ఆలయాన్ని పురాతన వైభవం ఉట్టిపడేలా అభివృద్ధి చేయాలని కమిటీ నిర్ణయించింది. భక్తుల సౌకర్యార్థం ఆలయ విస్తరణ, మౌలిక వసతుల కల్పన కోసం ఆర్థిక సహాయం అవసరమని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధుల సహకారం: జవహర్ నగర్ ప్రాంతంలోని రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. సామాజిక భాగస్వామ్యం: ఈ పవిత్ర కార్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, భగవంతుడి సేవలో తరించే భాగ్యాన్ని దక్కించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుల పాల్గొన్నారు. స్వామివారి కృపతో దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆలయ శోభను పెంచేందుకు తోడ్పడతారని లక్ష్మీనారాయణ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రియుడిని చంపబోయి.. కన్నతల్లిని బలితీసుకున్న కొడుకు



**బాలాజీ నగర్:**
ఒక వ్యక్తిపై పెంచుకున్న కక్ష, అడ్డువచ్చిన కన్నతల్లి ప్రాణం తీసిన ఘటన బాలాజీ నగర్ విఘ్నేశ్వర కాలనీలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. పొట్టోళ్ల రజిని (40) అనే మహిళ జమీల్ (38) అనే వ్యక్తితో సహజీవనం చేస్తోంది. రజిని కుమారుడు రాజ్ కరణ్ (24)కు ఇది ఇష్టం లేదు. దీనికి తోడు పాత కక్షలను మనసులో పెట్టుకున్న రాజ్ కరణ్, జమీల్?ను చంపాలని ప్లాన్ చేశాడు. ?సంక్రాంతి సందర్భంగా మద్యం సేవించిన తర్వాత రాజ్ కరణ్ తన స్నేహితులతో కలిసి జమీల్?పై దాడికి దిగాడు. వారిని అడ్డుకోబోయిన తల్లి రజినిపైకి రాజ్ కరణ్ కత్తి విసిరాడు. ఆ కత్తి ఆమె కంటికి బలంగా గుచ్చుకోవడంతో తీవ్ర గాయమైంది. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రజిని (17.01.2026) రాత్రి మరణించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కరణ్ (A1), అతని స్నేహితుడు కృష్ణ (A2)లను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్?కు తరలించారు. పరారీలో ఉన్న మరో ముగ్గురు నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# నర్సంపేటను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

### -నిధుల నర్సంపేట.. ప్రగతి బాట: రూ. 80 కోట్లతో పట్టణ ముఖచిత్రం మార్చడమే ధ్యేయం

**తెలంగాణ షాన్, జనవరి 19:**
నర్సంపేట పట్టణ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని 10వ వార్డులో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. అంతకుముందు స్థానిక పోచమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ?ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. పట్టణ రూపురేఖలు మార్చేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం రూ. 80 కోట్లు మంజూరు చేసిందని, ప్రతి పైసా ప్రజల సౌకర్యార్థం ఖర్చు చేస్తామని తెలిపారు. ?కాలనీల సుందరీకరణ పట్టణంలోని ప్రతి గల్లీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. వానాకాలం మొదలయ్యే లోపే నిర్మాణ పనులన్నీ పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ?పర్యాటక, సుందరీకరణ పనులు: కేవలం రోడ్లకే పరిమితం కాకుండా,



పట్టణంలోని ప్రధాన జంక్షన్లను అభివృద్ధి చేస్తామని, ప్రజల ఆహ్లాదం కోసం పార్కులను ఆధునీకరిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వార్డు కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ మరియు మహిళా విభాగం నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ట్రాఫిక్ చక్రబంధనం నుంచి బయటకు ఎలా



**హైదరాబాద్ :** తెలంగాణ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో సైబర్ నేరాలను, మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మాదకద్రవ్యాల సరఫరాను ఉక్కుపాదంతో అణచివేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రస్తుతం, ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి పెట్టారు. ఆ దిశగా యువ ఐపిఎస్ అధికారులకు ఆ బాధ్యతలను అప్పగించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లతో పాటు కొత్తగా రూపుదిద్దుకుంటున్న 'ఫ్యూచర్ సిటీ' పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ వ్యవస్థను బలోపేతం చేయడం ఈ బదిలీల ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది. జిల్లాల్లో అదనపు ఎస్పీలుగా సమర్థవంతంగా పనిచేస్తున్న యువ అధికారులను ఎంపిక చేసి, వారికి నగరంలో ట్రాఫిక్ డిసిపిలుగా పోస్టింగులు ఇచ్చారు. ఈ బదిలీల్లో భాగంగా కొత్తగూడెం ఆపరేషన్స్ అదనపు ఎస్పీగా ఉన్న అవినాష్ కుమార్ ను హైదరాబాద్ ట్రాఫిక్ డిసిపి-1 (ఖైరతాబాద్, సికింద్రాబాద్ జోన్లు) గానూ, ఉట్నూరు అదనపు ఎస్పీగా ఉన్న కాజల్ ను హైదరాబాద్ ట్రాఫిక్ డిసిపి-2 (గోల్కొండ, జూబ్లీహిల్స్ జోన్లు) గానూ నియమించారు. అదేవిధంగా జగిత్యాల అదనపు ఎస్పీ ఎస్. శేషాద్రిని రెడ్డిని సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి-2 (కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జోన్లు) బాధ్యతల్లోకి తీసుకురాగా, భువనగిరి అదనపు ఎస్పీ కనకాల రాహుల్ రెడ్డికి మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ డిసిపి-1 బాధ్యతలు అప్పగించారు. ములుగు జిల్లా ఆపరేషన్స్ అదనపు ఎస్పీగా పనిచేస్తున్న శివం ఉపాధ్యాయను ప్రతిష్ఠాత్మక 'ఫ్యూచర్ సిటీ' కమిషనరేట్ ట్రాఫిక్ డిసిపిగా నియమించడం విశేషం. రైల్వేస్ డిఐజి హోదాలో ఉన్న జి. చందనా దీప్తిని ఫ్యూచర్ సిటీ అడ్మిన్ మరియు ట్రాఫిక్ అదనపు సీపీగా నియమించగా, హైదరాబాద్ ట్రాఫిక్ డిసిపిగా ఉన్న బికే రాహుల్ హెగ్డేను అదే కమిషనరేట్ లో ట్రాఫిక్ డిసిపి-3 (చార్మినార్, రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్లు) గాను, సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపిగా ఉన్న జి. రంజన్ రతన్ కుమార్ ను అక్కడే ట్రాఫిక్ డిసిపి-1 (శేర్లింగంపల్లి జోన్) గాను ప్రభుత్వం బదిలీ చేసింది. అదేవిధంగా, రాష్ట్రవ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణా వంటి అక్రమాలను అడ్డుకునేందుకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్‌లో డిఐజి గా అభిషేక్ మహంతిని నియమించారు. తద్వారా సహజ వనరుల లూటీని అరికట్టడంతో పాటు ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా కఠిన చర్యలు చేపట్టనున్నారు. మొత్తంగా చూస్తే, తాజా ఐపిఎస్ అధికారుల బదిలీల్లో అటు అనుభవానికి, ఇటు యువత ఉత్సాహానికి సమ ప్రాధాన్యం కల్పిస్తూ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం పోలీసు వర్గాల్లో చర్చనీయాంశమైంది.

# ఎన్ ఎఫ్ సి రైల్వే బ్రిడ్జ్ ఆరబి వెడల్పు చేయాలి



**కాప్రా జనవరి 19**
చీర్యాల రైల్వే ఓవర్ బ్రిడ్జి (=హదీ) వెడల్పు పెంపు అవసరం కోసం మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ని శామీర్ పేట లో వారి నివాసంలో కలిసిన వినతి పత్రం అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి . ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈ వంతెనను సుమారు 45 సంవత్సరాల క్రితం అప్పటి అవసరాలకు అనుగుణంగా నిర్మించారు. ప్రాంతంలో జనాభా వేగంగా పెరగడం, కొత్త కాలనీలు విస్తరించడంతో ప్రస్తుతం ఈ వంతెన ట్రాఫిక్?ను మోయలేకపోతోంది. ఇది హబ్సిగూడా నుండి ఈసీఐఎల్?కు, బోడుప్పల్ నుండి ఈసీఐఎల్?కు వెళ్లే ప్రధాన మార్గం కావడంతో రోజూ వేలాది మంది ప్రయాణికులు దీనిపై ఆధారపడుతున్నారు. వంతెన వెడల్పు తక్కువగా ఉండడం వల్ల తీవ్రమైన ట్రాఫిక్ జామ్?లు ఏర్పడి, స్థానిక ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, చిన్న పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల రోజువారీ జీవితం తీవ్రంగా ప్రభావితమవుతోంది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు అవసరం. ఈ పనుల కోసం ప్రత్యేక రైల్వే అభివృద్ధి ప్రణాళిక (రా=ఖా) కింద నిధులు ఇప్పటికే విడుదలైనట్లు నా దృష్టికి వచ్చింది. అందువల్ల, దయచేసి ఈ విషయాన్ని పరిశీలించి చీర్యాల రైల్వే ఓవర్ బ్రిడ్జి వెడల్పు పెంపుకు అనుమతి ఇవ్వగలరని మనవి. దీనివల్ల ప్రజలకు కలిగే ఇబ్బందులు తగ్గుతాయి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలన కోసం కేరళ తరహా సర్వే

అదిలాబాద్ : రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక విప్లవాత్మక అడుగు వేసింది. రాష్ట్రంలోని అత్యంత పేదరికంలో ఉన్న కుటుంబాలను గుర్తించి, వారిని ఆర్థికంగా ఆదుకోవడానికి కేరళ రాష్ట్రంలో విజయవంతమైన నమూనాను తెలంగాణలో అమలు చేయాలని నిర్ణయించారు. గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఈ ప్రతిష్టాత్మక బాధ్యతను రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థకు అప్పగించగా, ఇప్పటికే దీనికి సంబంధించిన విధివిధానాలు సిద్ధమయ్యాయి. తెలంగాణ సమ్మిళిత జీవనోపాధుల కార్యక్రమం కింద ఇప్పటికే ఒక పైలట్ ప్రాజెక్టును ప్రభుత్వం నిర్వహించింది. ఐదు జిల్లాల పరిధిలోని ఎనిమిది మండలాల్లో చేపట్టిన ఈ ప్రాథమిక సర్వేలో సుమారు 8వేల నిరుపేద కుటుంబాలను గుర్తించినట్టు సమాచారం. ఈ ఫలితాల ఆధారంగా, ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ అత్యంత నిరుపేదలను గుర్తించేందుకు ఒక సమగ్ర ప్రణాళికను సీఎం రేవంత్ రెడ్డి ఆమోదం కోసం పంపించారు. ఈ సర్వే గతంలో జరిగిన సర్వేల కంటే భిన్నంగా ఉండబోతోంది. కేవలం గణాంకాలతో కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో ఈ ప్రక్రియ జరగనుంది. ప్రతి గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులు కాలినడకన ప్రతి వీధిని సందర్శిస్తారు. అనంతరం పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ చిత్ర పటాన్ని రూపొందిస్తారు. ఈ పటంలో పక్కా ఇళ్ల, కచ్చా ఇళ్లు, గుడిసెల బొమ్మలు గీస్తారు. ఏ ఇంట్లో ఎవరు ఉన్నారు. వారి సామాజిక స్థితిగతులు ఏంటి అనేది కార్డులపై రాసి ఆయా ఇళ్ల బొమ్మలపై ఉంచుతారు. స్థానికులందరి సమక్షంలో చర్చించి, అత్యంత పేద కుటుంబాల ప్రాథమిక జాబితాను సిద్ధం చేస్తారు.

# కుషాయిగూడ డిపో లో గవర్నర్ కి ఉద్యోగుల లేఖ



**కాప్రా జనవరి 19**
కుషాయిగూడ డిపో లో సాజిద్ మహమ్మద్, దుర్గేష్ ,నరేందర్, బాబు గార్ల ఆధ్వర్యంలో ఉద్యోగుల ఆత్మ గౌరవ లేక అనే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో TGSRTC నీ ప్రభుత్వంలో విలీనం చేస్తూ గత గవర్నర్ 14.09.2023 న ACT 70F2023 సంతకం చేసి చట్ట రూపం దాల్చారు.....అయినప్పటికి ఇంత వరకు అది అమలు కాక పోవడంతో కార్మికులు చాలా మనో వేదనకు గురి ఆవుచున్నారని ,గవర్నర్ తక్షణమే ఈ చట్టాని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలంటూ....ఉద్యోగులు పోస్ట్ కార్డు ద్వారా వేడుకోవడం జరిగింది...ఈ కార్యక్రమంలో డిపోలో విధులు నిర్వహించే 520 మంది పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో సాజిద్ మహమ్మద్ మాట్లాడుచు...ఆర్టీసీ నీ ప్రభుత్వం లో విలీనం చేసే వరకు శాంతి యుతంగా రాజ్యగానికి లోబడి నిరసన కార్యక్రమాలతో ముందుకు సాగడానికి సిద్ధంగా ఉన్నామని తెలియపరచారు.

# ఎస్సీ ఇంటలెక్చలల్ సమావేశం

### -మర్యాదపూర్వకంగా కలిసిన పత్తి కుమార్



**కాప్రా జనవరి 19**
రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ ప్రధాన కార్యాలయములో రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం అధ్యక్షతన జరిగిన ఎస్సి ఇంటలెక్చులల్ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన గుజరాత్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్గం నియోజకవర్గం ఎం ఎల్ ఏ జీగ్నేష్ మీవాని ని ఘనంగా సన్మానించిన మేడ్చల్ జిల్లా ఎస్సి విభాగం చైర్మన్ పత్తి కుమార్ ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున ఇంటలెక్చువల్స్ పాల్గొన్నారు

తెలంగాణ షాన్ TELANGANA SHAAN


# మేడారం టిక్కెట్స్ ఫిక్స్...

**వరంగల్ :** మేడారం సమ్మక్క?సారక్క జాతరకు వెళ్లే భక్తుల కోసం తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపనుంది. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి మేడారానికి వెళ్లే టిక్కెట్ చార్జీలను ఖరారు చేసింది. హైదరాబాద్ నుంచి రూ.600 నుంచి రూ.1,110 వరకు.. వరంగల్ నుంచి రూ.250 నుంచి రూ.500 వరకు చార్జీలు నిర్ణయించింది. అలాగే భూపాలపల్లి, ఖమ్మం, గోదావరిఖని, కొత్తగూడెం వంటి ప్రాంతాల నుంచి కూడా ప్రత్యేక సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. 'మహాలక్ష్మి' పథకం కింద మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లకు ఎక్స్‌ప్రెస్ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణ సౌకర్యం కొనసాగుతుందని ఆర్టీసీ స్పష్టం చేసింది.మేడారం సమ్మక్క?సారక్క జాతరకు వెళ్లే భక్తుల కోసం తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రతి రెండేళ్లకోసారి జరిగే ఈ మహా జాతరకు రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. ఈ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని తగ్గించడంతో పాటు సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించేందుకు ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ నిర్ణయించింది. ఇప్పటికే వివిధ ప్రాంతాల వేల సంఖ్యలో బస్సులను మేడారానికి తరలించగా.. తాజాగా దీనికి అనుగుణంగా వివిధ ప్రాంతాల నుంచి మేడారానికి వెళ్లే బస్సుల టిక్కెట్ చార్జీలను ఖరారు చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.హైదరాబాద్, వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, భూపాలపల్లి, ఏటూరునాగారం, ఖమ్మం, గోదావరిఖని, కొత్తగూడెం వంటి ప్రాంతాల నుంచి మేడారానికి ప్రత్యేక సర్వీసులు అందుబాటులోకి తీసుకువచ్చింది. బస్సుల రకాన్ని బట్టి చార్జీలు నిర్ణయించారు. హైదరాబాద్ నుంచి ప్రయాణించే వారికి సూపర్ లగ్జరీ, రాజధాని, డీలక్స్, ఎక్స్‌ప్రెస్, సాధారణ, గరుడ ప్లస్ బస్సులు నడపనున్నారు. వీటికి టిక్కెట్ ధరలు రూ.600 నుంచి రూ.1,110 వరకు ఉంటాయి.అలాగే వరంగల్, హనుమకొండ ప్రాంతాల నుంచి ఎక్కువ మంది భక్తులు మేడారానికి వెళ్తుండటంతో అక్కడి నుంచి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వరంగల్, హన్మకొండ నుంచి టిక్కెట్ చార్జీ రూ.250 నుంచి రూ.500 వరకు నిర్ణయించారు. భూపాలపల్లి నుంచి రూ.230 నుంచి రూ.300 వరకు, మహబూబాబాద్ నుంచి రూ.360 నుంచి రూ.410 వరకు చార్జీలు ఉంటాయి. ఖమ్మం నుంచి రూ.480, గోదావరిఖని నుంచి రూ.400, కొత్తగూడెం నుంచి రూ.350 చార్జీగా నిర్ణయించారు. కరీంనగర్ నుంచి మేడారానికి వెళ్లే బస్సుకు రూ.390గా నిర్ణయించారు.ముఖ్యంగా 'మహాలక్ష్మి' పథకం కింద మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణ సౌకర్యం కొనసాగుతుందని తెలంగాణ ఆర్టీసీ స్పష్టం చేసింది. భక్తుల సౌకర్యార్థం అదనపు బస్సులు, ప్రత్యేక సిబ్బంది, భద్రతా చర్యలు కూడా చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. జాతరకు వెళ్లే భక్తులు ముందస్తుగా ప్రణాళిక చేసుకొని ప్రయాణించాలని సూచించారు.



మహిళల శక్తితో మేడారం సమ్మక్క సారక్క దేవతల జాతరకు వేళయింది..ఈసారి జాతర చరిత్రలో ఎన్నడూ చూడని విధంగా చిత్ర విచిత్రాలు ఆశ్చర్య పరుస్తున్నాయి.. ఈసారి జాతర పూర్తిగా నారీమణుల పెత్తనంలోనే సాగనుంది.. పూర్తిగా మహిళల చేత ట్రస్ట్ బోర్డ్ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేశారు.. మంత్రి సీతక్క వినూత్న ఆలోచనతో పూర్తిగా అతివల చేత అమ్మల జాతర జరిపించేందుకు సిద్ధమయ్యారు.. చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, 11 మంది డైరెక్టర్లు 1 ఎక్స్ అఫీషియ సభ్యులతో కలిసి మొత్తం 14 మందితో మేడారం ఉత్సవ కమిటీ చేత ప్రమాణ స్వీకారం చేయించారు..ఓరుగల్లు పేరు చెప్పగానే రాని రుద్రమదేవి పౌరుషం గుర్తుకొస్తుంది.. నారీమణుల నవశాఖానికి ఓరుగల్లు ఆడబిడ్డల పౌరుషాన్ని చిహ్నంగా భావిస్తారు.. సమ్మక్క సారక్క దేవతలను వీరవనితలుగా.. ధీరత్వానికి.. పౌరుషానికి.. ప్రతీకలుగా కొలుస్తారు.. పాలకుల ప్రయోగంతో ఓరుగల్లు స్త్రీ శక్తికి చిహ్నంగా నిలుస్తుంది.. ఇప్పటికే వరంగల్ ఉమ్మడి జిల్లా అంతా అతివల పాలనలోనే కొనసాగుతుంది.. తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ లో ఇద్దరు మహిళా మంత్రులు ఉండగా ఆ ఇద్దరు కొండా సురేఖ, సీతక్క వరంగల్ ఉమ్మడి జిల్లాకు చెందినవారే కావడం విశేషం?వీళ్ళిద్దరు మాత్రమే కాదు.. వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు గా డాక్టర్ కడియం కావ్య, వరంగల్ మేయర్ గా గుండు సుధారాణి ప్రజా ప్రతినిధులుగా కొనసాగుతున్నారు.. వరంగల్ కలెక్టర్ గా సత్యశారదాదేవి, హనుమకొండ కలెక్టర్ గా స్నేహ శబరిష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా చాహత్ వాజ్ పాయ్, వరంగల్ సెంట్రల్ జోన్ పోలీస్ కమిషనర్ గా సరిత స్త్రీ శక్తిని చాటుతున్నారు.తాజాగా నవశకానికి నాంది పలికిన మంత్రి సీతక్క మేడారం జాతరలో ఓ వినూత్న ప్రయత్నం చేశారు.. మేడారం జాతర ఉత్సవ కమిటీ పగ్గాలు మహిళలకే కట్ట బెట్టారు.. చైర్ పర్సన్ గా ఇరుప స్వరూపతో పాటు మరో 12 మంది మహిళా డైరెక్టర్లు, ఒకరు ఎక్స్ అఫీషియా సభ్యుడి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అతివల బాధ్యతల స్వీకరణ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు.. ధీరత్వానికి ప్రతీకగా కొలబడే సమ్మక్క సారక్క దేవతలే నారేమణులకు స్ఫూర్తి అంటున్న మంత్రి సీతక్క.. ఈసారి పూర్తిగా మహిళల చేతుల మీదుగా జాతర బాధ్యతలు నిర్వహించడం ఓ వరంగా భావిస్తున్నారు.. సమ్మక్క సారక్క దేవతల స్ఫూర్తితో జాతర నిర్వహణలో స్త్రీ శక్తిని చాటుతామన్నారు..రాష్ట్రంలో ఎక్కడా.. ఎప్పుడు కని విని ఎరుగని విధంగా పూర్తిగా మహిళలకే పరిపాలన పగ్గాలు అప్పచెప్పి..ఇంత పెద్ద జాతర నిర్వహణ వారి భుజస్కందాలపై పెట్టడం చర్చగా మారింది.. శ్రీ శక్తిని నిరూపించుకునే గొప్ప అవకాశం లభించిందని తమకు లభించిందనీ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిటీ చైర్ పర్సన్ తో సహా డైరెక్టర్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు..మేడారం జాతర చరిత్రలో ఇప్పటికే అనేక అద్భుతాలు అబ్బుర పరుస్తుండగా.. తాజాగా నారీమణుల చేతికి పరిపాలన పగ్గాలు అప్ప చెప్పడం మరింత చర్చగా మారింది.. ఇంతపెద్ద జాతర నిర్వహణ బాధ్యతలు వారి భుజాలపై వేసుకున్న అతివలు సమ్మక్క సారక్క స్ఫూర్తితో సక్సెస్ చేస్తారని ఆశిద్దాం.

# మేడ్చల్ కలెక్టరేట్ వద్ద 12వ విడత అన్నదానం..

## భాగస్వాములైన దాతలకు ధన్యవాదాలు

**– చెరువుల పరిరక్షణే రేపటి తరం భవిష్యత్తు: తెలంగాణ రైతు పరిరక్షణ సమితి**



**మేడ్చల్ జిల్లా, తెలంగాణ షాన్, జనవరి 19:** తెలంగాణ రైతు పరిరక్షణ సమితి సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద 12వ విడత అన్నదానాన్ని విజయవంతంగా నిర్వహించింది. సుమారు 100 మందికి పైగా ఆకలి తీర్చిన ఈ కార్యక్రమానికి నాగారం డివిజన్?కు చెందిన బార్ల జంగారెడ్డి, తోట కుమారస్వామి ఆర్థికంగా చేయూతనందించారు.ఈ సందర్భంగా సమితి అధ్యక్ష కార్యదర్శులు ఇంద్రపాల భవాని సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రకృతి వనరులైన చెరువులను కాపాడుకుంటూనే, ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం సంతోషంగా ఉందన్నారు. మరింత మంది దాతలు ముందుకు వస్తే ఈ అన్నదాన కార్యక్రమాన్ని మరింత విస్తృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు పరిరక్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షులు దావత్ అరుణ్ కుమార్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు అంబాల విష్ణు, కోశాధికారి చిక్కుడు నరసింహ, ఎం డి రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో విహాన్ కృష్ణన్:

## ఏనుగు సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా సన్మానం







**బోడుప్పల్: తెలంగాణ షాన్, జనవరి 19:** అసాధారణ ప్రతిభతో ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్?లో చోటు సంపాదించిన బాలుడు విహాన్ కృష్ణన్ కోడిచర్లను మేడ్చల్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఘనంగా సన్మానించారు.?ఈ సందర్భంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, చిన్న వయసులోనే శ్లోకాలు అనర్గళంగా పఠించి దేశవ్యాప్త గుర్తింపు పొందిన విహాన్ ప్రతిభ గర్వించదగిన విషయమని కొనియాడారు. ఇటువంటి బాల ప్రతిభను ప్రోత్సహించడమే సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. తల్లిదండ్రుల కృషి, గురువుల మార్గనిర్దేశం వల్లే ఈ ఘనత సాధ్యమైందని ప్రశంసించారు. బాలుడి భవిష్యత్తు మరింత వెలుగొందాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని విహాన్?ను అభినందించారు.ఆనంద్ (బోడుప్పల్ ప్రధాన కార్యదర్శి)జింకల నర్సింగ యాదవ్ (బీజేపీ నాయకుడు)ప్రగతి,అన్నెం ప్రసాద్ ,ఘంటా శరత్ చంద్ర రెడ్డి, దుండిగల్ ప్రమోద్ కుమార్, దత్తాత్రేయ శాస్త్రి వీరందరూ విహాన్ సాధించిన విజయానికి హర్షం వ్యక్తం చేస్తూ బాలుడిని అభినందించారు.

# ఇక ఇండియాలనే రాఫెల్స్..

**ముంబై :** భారత్ మరోసారి ఫ్రాన్స్‌తో రక్షణ ఒప్పందం కుదుర్చుకునే దిశగా అడుగులు వేస్తోంది. రక్షణ మంత్రిత్వ శాఖ మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం కింద భారత వైమానిక దళం కోసం 114 రాఫెల్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల తయారీకి ఆమోదం తెలిపింది. దాదాపు రూ. 3.24 లక్షల కోట్ల అంచనా వ్యయంతో కూడిన ఈ ఒప్పందం ప్రపంచంలోనే అతిపెద్ద ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ తయారీ ఒప్పందాలలో ఒకటిగా నిలవనుంది. ఈ క్రమంలో రాఫెల్ ఫైటర్ జెట్‌లు భారతదేశంలో తయారైతే, వాటిని ఇతర దేశాలకు విక్రయించవచ్చుతాజా నివేదికల ప్రకారం, ఫ్రాన్స్‌లోని డసాల్ట్ ఏవియేషన్ తర్వాత రాఫెల్ ఫైటర్ జెట్‌ల కోసం భారత్‌ను రెండవ గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చాలని భావిస్తోంది. అంటే, భారతదేశంలో తయారు చేసే ఫైటర్ జెట్స్ భారత వైమానిక దళం అవసరాలకు మాత్రమే పరిమితం కావు. ఇక్కడ తయారు చేసిన యుద్ధ విమానాలను అంతర్జాతీయ ఎగుమతి ఆర్డర్‌లను పూర్తి చేయడానికి కూడా ఉపయోగించవచ్చు.మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లోని ఓఎడుంబె ప్రత్యేక ఆర్థిక జోన్ (రాఇజి)లో ప్రత్యేక రాఫెల్ ఫైనల్ అసెంబ్లీ లైన్ ఏర్పాటు చేయనుంది. ఈ సౌకర్యం సంవత్సరానికి 24 ఫైటర్ జెట్‌లను తయారు చేస్తుందని ప్రస్తుతానికి భావిస్తున్నారు. పూర్తి యుద్ధ విమానాల ఎగుమతిలో నియంత్రణ లేదా దౌత్యపరమైన అడ్డంకులు ఎదురైనా భారతదేశం నిర్వహణ, మరమ్మత్తు, ఓవరాల్ ఎగుమతుల ద్వారా ప్రయోజనం పొందనుంది. రాఫెల్ ఫైటర్ జెట్స్ ఉపయోగించే దేశాలకు భారతదేశం ప్రాంతీయ ఓఖీూ హబ్‌గా అభివృద్ధి కానుంది.భారతదేశంలో రాఫెల్ ఫైటర్ జెట్‌లను తయారు చేయడంలో అతిపెద్ద ప్రయోజనం స్వదేశీ ఆయుధాలు, మన వ్యవస్థలను అనుసంధానం చేయడం. భారతదేశంలో తయారు చేసిన రాఫెల్‌లో భారత క్షిపణులు, అంటే ఎక్స్‌ట్రా బియాండ్ విజువల్ రేంజ్ ఎయిర్ టు ఎయిర్ మిసైల్స్ వంటివి అమర్చుతారు. ఇది ఒక ప్రత్యేకమైన ఇండియన్ రాఫెల్ వేరియంట్‌ను సృష్టిస్తుంది. రాఫెల్ ఫైటర్ జెట్ ప్రధాన మేధో సంపత్తి హక్కులు ఫ్రాన్స్ వద్దే ఉంటాయని మీకు తెలుసా. మేక్ ఇన్ ఇండియా ఫ్రేమ్‌వర్క్ కింద భారత రాఫెల్ ప్రోగ్రామ్‌లో దాదాపు 60% స్వదేశీకరణను ఆశిస్తున్నారు. ఈ చర్య తరువాత, రాఫెల్ తయారీ భారతదేశాన్ని ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్‌లను ఎగుమతి చేసే దేశాల ఎలైట్ క్లబ్‌లో చేర్చుతుందని కేంద్రం ప్లాన్ చేసింది. ఇది భారతదేశ రక్షణ దౌత్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది, వేలాది మందికి ఉపాధిని కూడా అందిస్తుంది.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల రివర్స్ ఫిరాయింపులు

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇందులో మెజారిటీ ఎమ్మెల్యేలు తాము ఇప్పటికీ బీఆర్ఎస్ సభ్యులమేనని స్పీకర్‌కు నివేదించడం, చట్టపరమైన చిక్కుల నుంచి తప్పించుకోవడానికే కాకుండా, క్షేత్రస్థాయిలో మారుతున్న రాజకీయ సమీకరణాలకు కూడా అద్దం పడుతోంది. కేవలం సాంకేతికంగానే కాకుండా, రాజకీయంగా కూడా వీరు కాంగ్రెస్ వైఖరితో విసిగిపోయి మళ్లీ సొంత గూటికి చేరువయ్యేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది.పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కాంగ్రెస్‌లో చేరడం తాను చేసిన ఒక తప్పటడుగు అని ఆయన బహిరంగంగానే పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తన నియోజకవర్గానికి గానీ, వ్యక్తిగతంగా తనకు గానీ కనీసం వెంట్రుక వాసి కూడా ప్రయోజనం కలగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మూడుసార్లు తనను ఎమ్మెల్యేగా గెలిపించిన గులాబీ జెండా పట్ల కృతజ్ఞతగా ఉండాలని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపించాలని ఆయన తన అనుచరులకు పిలుపునివ్వడం రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది.మరోవైపు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కూడా ఇదే తరహా ధోరణిని ప్రదర్శిస్తున్నారు. గతంలోనే ఆయన కాంగ్రెస్‌లో చేరిన కొద్ది రోజులకే తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరినట్లుగా ప్రచారం చేయించుకున్నారు. తాను ఎప్పుడూ బీఆర్ఎస్‌ను వీడలేదని, కేవలం అభివృద్ధి పనుల నిమిత్తమే ముఖ్యమంత్రిని కలిశానని ఆయన స్పష్టం చేస్తున్నారు. స్పీకర్ ముందు కూడా తాము పార్టీ మారలేదని వాదించడం ద్వారా, అనర్హత వేటు నుంచి తప్పించుకోవడమే కాకుండా, కాంగ్రెస్ పార్టీలో తమకు దక్కుతున్న ప్రాధాన్యతపై అసంతృప్తితో ఉన్న ఎమ్మెల్యేలు మళ్లీ బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారనేది స్పష్టమవుతోంది.ఈ పరిణామాలు అధికార కాంగ్రెస్ పార్టీకి మింగుడుపడని అంశాలుగా మారాయి. చేర్చుకున్న ఎమ్మెల్యేలు గోడ మీద పిల్లి వాటంగా వ్యవహరిస్తుండటం, ముఖ్యంగా మున్సిపల్ ఎన్నికల ముందు బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని పిలుపునివ్వడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారింది. స్పీకర్ నిర్ణయం ఎలా ఉన్నా, ప్రజల్లో ఈ ఎమ్మెల్యేల విశ్వసనీయత ప్రశ్నార్థకమవుతున్నప్పటికీ, వీరు మళ్లీ బీఆర్ఎస్‌కు దగ్గరవ్వడం ఆ పార్టీ క్యాడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. కానీ వారిని మళ్లీ పార్టీలోకి తీసుకోవద్దన్న డిమాండ్ కూడా వినిపిస్తోంది.

# 10 కార్పొరేషన్లు జనరల్ 1, మహిళలు 4 ఎస్సీ, ఎస్టీ 2, బీసీలు 3

హైదరాబాద్ : మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రిజర్వేషన్లు ఖరారయ్యాయి. రాష్ట్రంలోని 10 నగరపాలక సంస్థలు, 121 పురపాలక సంఘాలకు ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేసింది. మార్గదర్శకాలను కూడా ప్రకటిస్తూ?ఉత్తర్వులు జారీ చేసింది.మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదనే రాజ్యాంగ మార్గదర్శకాలకు లోబడే రిజర్వేషన్లను ఖరారు చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. జీహెచ్ఎంసీ సహా రాష్ట్రంలోని మొత్తం 10 కార్పొరేషన్లలో ఎస్సీ, ఎస్టీలకు ఒక్కొక్కటి చొప్పున ఖరారయ్యాయి. ఇక అన్ రిజర్వుడ్ కోటాలో మహిళకు 4, జనరల్ కు ఒక స్థానం ఖరారైంది. ఇక బీసీలకు మూడు (జనరల్ 2, మహిళలకు 1) కేటాయించారు.మరోవైపు రాష్ట్రంలోని 121 మున్సిపాలిటీల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ రిజర్వేషన్లను కూడా ఖరారు చేశారు. ఎస్సీలకు 17 (జనరల్-9, మహిళలు-8), ఎస్టీలకు ఐదు సీట్లు (జనరల్-3, మహిళలు-2), బీసీలకు 38 స్థానాలు (జనరల్-19,మహిళలు-19), మహిళలకు 31 స్థానాలు, అన్ రిజర్వుడ్ స్థానాలు 30 ఖరారయ్యాయి.రిజర్వేషన్ల కోసం 2024 సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వే(ఎస్ఈఈఈపీసీ) ప్రకారం ఉన్న గణాంకాలను ప్రాతిపదికగా తీసుకుంటారు. బీసీ రిజర్వేషన్లను డెడికేటెడ్ కమిషన్ సిఫార్సుల మేరకు నిర్ణయిస్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ విభాగాల్లోని మొత్తం సీట్లలో 50 శాతం మహిళలకు కేటాయిస్తారు.రిజర్వేషన్లు ఖరారైన నేపథ్యంలో త్వరలోనే మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ మేరకు ఎన్నికలు సంఘం ఏర్పాట్లపై దష్టిపెట్టింది. ఇటీవలనే మున్సిపల్ ఎన్నికల కోసం వార్డులవారీగా ఓటర్ల తుది జాబితాను విడుదల చేసింది. రాష్ట్రంలో గడువు ముగిసిన 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్లకు ఎన్నికలు జరుగుతాయి. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 52,43,023 మంది ఓటర్లు ఉన్నట్లు ఈసీ ప్రకటించింది.ఇందులో 25,62,369 మంది పురుష ఓటర్లు, 26,80,014 మంది మహిళా ఓటర్లు ఉండగా.. 640 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. పట్టణ స్థానిక సంస్థల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. ఎన్నికల సంఘం విడుదల చేసిన గణాంకాలు చూస్తే.. నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు ఉన్నారు. అత్యల్పంగా 1,34,775 మంది ఓటర్లు కొత్తగూడెం కార్పొరేషన్‌లో ఉన్నారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీలో అత్యధికంగా 1,43,655 మంది ఓటర్లు ఉన్నారు. అమరచింత మున్సిపాలిటీలో అత్యల్పంగా 9,147 మంది ఓటర్లు మాత్రమే ఉ న్నారు. సూర్యాపేట మున్సిపాలిటీలోనూ ఓటర్లు ఎక్కువగానే ఉ న్నారు. 1,08,848 మంది ఓటర్లు ఉండగా.. ఇందులో 56,664 మంది మహిళలు ఉన్నారు.

# సినిమా షో


## బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చిన ధనుష్..



హీరోగా మాత్రమే కాదు.. దర్శకుడిగానూ తన సత్తా చాటుతూ కోలీవుడ్‌లో ఫుల్ ఫామ్‌లో దూసుకుపోతున్నాడు ధనుష్. వరుస ప్రాజెక్ట్స్‌తో అభిమానులకు పండగ తీసుకొస్తున్నారు. గతేడాది కుబేర, ఇడ్లీ కడై, తేరే ఇష్క్ మే వంటి సినిమాలతో ప్రేక్షకులను మెప్పించిన ధనుష్, వరుసగా మూడు హిట్స్ సాధించి కెరీర్‌లో మరో గోల్డెన్ ఫేజ్‌లోకి అడుగుపెట్టారు. ఈ విజయాల ఊపుతో ఆగకుండా, ప్రస్తుతం 'ఇ-54' అనే క్రేజీ ప్రాజెక్ట్‌తో బిజీగా ఉన్నారు ధనుష్. విఘ్నేష్ రాజా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ధనుష్ సరసన మమిత బైజు హీరోయిన్‌గా నటించడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఈ జంట మొదటిసారి కలిసి నటిస్తుండటంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఈక్రమంలో..

తాజాగా, సంక్రాంతి సందర్భంగా మూవీ మేకర్స్ బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. 'ఇ-54' అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు అధికారికంగా 'కర' అనే టైటిల్‌ను ఫిక్స్ చేస్తూ, పవర్‌ఫుల్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో ధనుష్ ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తూ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నారు. పోస్టర్‌పై కనిపించిన "కొన్నిసార్లు ప్రమాదకరంగా ఉండటమే ప్రాణాలతో బ్రతకడానికి ఉన్న ఏకైక మార్గం" అనే ట్యాగ్‌లైన్ సినిమాపై క్యూరియాసిటీని పెంచింది. ఇది పక్కా ఇంటెన్స్ యాక్షన్ డ్రామా అనే సంకేతాలను ఇచ్చింది. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఒకేసారి విడుదలకు సిద్ధమవుతున్న 'కర' మూవీ ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఈ చిత్రాన్ని సమ్మర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. వరుస విజయాలతో దూసుకుపోతున్న ధనుష్‌కు 'కర' కూడా మరో బ్లాక్‌బస్టర్ అవుతుందని అంతా అభిప్రాయపడుతున్నారు.

## పెళ్లి అయిపోయిందంటే ఇప్పటికీ నమ్మలేకపోతున్నాను..



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కృతి సనన్ చెల్లెలు నుపుర్ సనన్ ఇటీవల వివాహ బంధంలోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ప్రముఖ గాయకుడు స్టెబిన్ బెన్ ను నుపుర్ తన జీవిత భాగస్వామిగా ఎంచుకోగా ఉదయ్‌పూర్‌లో కుటుంబ సభ్యులు, సన్నిహితుల మధ్య ఈ పెళ్లి ఎంతో ఘనంగా జరిగింది. ఈ నేపథ్యంలో తన చెల్లిని తలుచుకుని కృతి సనన్ సోషల్ మీడియాలోఎమోషనల్ పోస్ట్ చేసింది. నుపుర్‌తో కలిసి దిగిన ఫొటోలను షేర్ చేస్తూ.. ఆమె లేనిదే ఇంట్లో ఖాళీగా, వెలితిగా అనిపిస్తోందని చెప్పుకొచ్చింది. "నాకు ఐదేళ్ల వయసున్నప్పుడు నిన్ను తొలిసారి చేతుల్లోకి తీసుకున్న క్షణం నుంచి.. నేడు నీ పెళ్లిలో నీ తలపై పూల చాదర్ పట్టుకుని నిన్ను వధువుగా చూడడం వరకు కాలం ఎంత వేగంగా పరుగెత్తిందో అర్థమైంది. నువ్వు నిన్ను ప్రాణంలా ప్రేమించే వ్యక్తితో కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్నప్పుడు నా గుండె గర్వంతో నిండిపోయింది. నా చిన్న తల్లికి పెళ్లయిందంటే ఇంకా నమ్మలేకపోతున్నాను" అంటూ కృతి తన మనసులోని భావాలను వ్యక్తం చేసింది. అలాగే, చెల్లెలి భర్త స్టెబిన్ బెన్‌ను ఉద్దేశిస్తూ.. "స్టెబు, నువ్వు ఇక మా కుటుంబ సభ్యుడివే. నీ రూపంలో నాకు ఒక తమ్ముడు, మంచి స్నేహితుడు దొరికాడు. మీరు ఇద్దరూ పెళ్లి ప్రమాణాలు చేసుకుంటున్నప్పుడు అది నా జీవితంలోనే అత్యంత ఎమోషనల్ మూమెంట్లు' అని పేర్కొంది. చెల్లి నుపుర్ గురించి మాట్లాడుతూ.."నువ్వు దగ్గర్లోనే ఉంటావని నాకు తెలుసు. కానీ నీ నవ్వులు లేని ఇల్లు ఇప్పుడు బోసిపోయినట్టుగా అనిపిస్తోంది. నువ్వు ఇప్పుడు రెండు ఇళ్లలో ఆనందాన్ని పంచబోతున్నావు. లవ్ యూ టు ది మూన్ అండ్ బ్యాక్' అంటూ కృతి ఎమోషనల్‌గా అయింది.

ఇక దీనికి నుపుర్ "కృత్సూ నువ్వే నా ప్రపంచం, నా లైఫ్ లైన్. ఆ పూల చాదర్ చాలా బరువుగా ఉందని అందరూ అన్నారు. కానీ, దాన్ని పట్టుకోవాల్సింది నువ్వేనని నాకు తెలుసు. సోదరిగా, సోదరుడిగా, నా ధైర్యంగా, నా చిన్న తల్లిగా నువ్వు నాకు చేసిన ప్రతిదీ నా మనసులో పదిలంగా ఉంది. లవ్ యూ అక్కా" అంటూ రిప్లై ఇచ్చింది. ప్రస్తుతం ఈ రెండు పోస్టులు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ.. అక్కాచెల్లెలి బంధాన్ని గుర్తు చేస్తున్నాయి.

# వివాదంలో చిక్కుకున్న సాయిపల్లవి సినిమా!



నేచురల్ బ్యూటీగా ఇండస్ట్రీలో ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్న సాయి పల్లవి, గ్లామర్ షోలకు దూరంగా ఉంటూనే తన నటనతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకుంది. తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో వరుస విజయాలతో స్టార్ స్టేటస్‌ను అందుకున్న ఆమె, సంప్రదాయ లుక్స్‌తోనే ప్రేక్షకులను ఆకట్టుకుంటూ తనకంటూ ఓ బ్రాండ్ ఇమేజ్‌ను క్రియేట్ చేసుకుంది. 'లవ్ స్టోరీ', 'అమరన్ట వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాలతో పాటు, గతేడాది వచ్చిన 'తండేల్ట సినిమాతో మరోసారి తన నటనా ప్రతిభను నిరూపించింది. రియల్ లైఫ్ ఇన్‌స్పైర్డ్ కథతో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీసు వద్ద ఘన విజయం సాధించి సాయి పల్లవిని మరో లెవెల్‌కు తీసుకెళ్లింది. ఇక త్వరలో 'రామాయణ' సినిమాలో కీలక పాత్రతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలోనే.. సాయి పల్లవి బాలీవుడ్ ఎంట్రీపై ఆసక్తికర చర్చ మొదలైంది. 'ఏక్ దిన్ట అనే టైటిల్‌తో రూపొందుతున్న ఈ హిందీ చిత్రంతో రాబోతుంది. ఆమిర్ ఖాన్ తనయుడు జునైద్ ఖాన్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాను ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. సునీల్ పాండే దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం మే 1న థియేటర్లలో విడుదల కానుంది. తాజాగా, ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ కావడంతో ఒక్కసారిగా సోషల్ మీడియాలో హీట్ పెరిగింది.

# ఓటీటీలోకి 'శంబాల'....



ఆది సాయికుమార్ నటించిన మిస్టిల్ థ్రిల్లర్ మూవీ 'శంబాల'. 2025 డిసెంబరులో బాక్సాఫీసు వద్ద సందడి చేసిన ఈ సినిమా ఓటీటీ విడుదల తేదీ ఖరారైంది. 'ఆహా'లో ఈనెల 22 నుంచి స్ట్రీమింగ్ కానుంది. 'ఆహా గోల్డ్' సబ్‌స్క్రిప్షన్ ఉన్నవారు ఒక రోజు ముందుగా చూసే అవకాశం ఉందని సదరు సంస్థ సోషల్ మీడియాలో ప్రకటించింది.

యుగంధర్ ముని దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అర్చన అయ్యర్ హీరోయిన్.

1980వ దశకం నేపథ్యంలో సాగే కథ ఇది. వెయ్యేళ్ల చరిత్ర ఉన్న ఓ ఊరు శంబాల. అక్కడ ఆకాశం నుంచి ఓ ఉల్క పడుతుంది. అప్పటినుంచి ఊరిలో అనూహ్యమైన సంఘటనలు జరగడం మొదలవుతాయి. ఉన్నట్టుండి ఎవరో ఒకరు విచిత్రంగా ప్రవర్తిస్తూ హత్యలు చేస్తారు, ఆత్మహత్యలకు పూనుకుంటుంటారు. దాంతో బండ భూతం ఆవహించిందంటూ ఊరి జనం భయంతో వణికిపోతుంటారు. మూఢ నమ్మకాలు రాజ్యమేలుతాయి. ఆ రహస్యాలను ఛేదించేందుకు ప్రభుత్వం విక్రమ్ (ఆది సాయి కుమార్) అనే యువ శాస్త్రవేత్తని ఆ గ్రామానికి పంపిస్తుంది. సైన్స్‌నే నమ్ముకుని విధులు నిర్వర్తించే విక్రమ్ ఆ ఊళ్లో జరుగుతున్న సంఘటనల వెనక రహస్యాల్ని ఛేదించాడా? ఆ ఊరిలో కనిపించిన దేవి (అర్చన అయ్యర్) ఎవరు? విక్రమ్ నమ్ముకున్న సైన్స్‌కీ, ఊరి చరిత్ర వెనకున్న శాస్త్రానికి మధ్య సంఘర్షణ ఎలా సాగిందన్నది మిగతా కథ.


## ఆద్యంతం ఎంజాయ్ చేస్తున్నారు



రవితేజ నటించిన తాజా చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. కిషోర్ తిరుమల దర్శకత్వంలో సుధాకర్ చెరుకూరి ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై నిర్మించారు. ఈనెల13న గ్రాండ్‌గా విడుదలైన ఈ సినిమా సంక్రాంతి బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుని హౌస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సంక్రాంతి బ్లాక్‌బస్టర్ మీట్ నిర్వహించారు.నిర్మాత సుధాకర్ చెరుకూరి మాట్లాడుతూ, 'మా సినిమాని ఇంత పెద్ద హిట్ చేసిన తెలుగు ప్రేక్షకులందరికీ థ్యాంక్స్. మా హీరో రవితేజకి, హీరోయిన్స్‌కి, మా సినిమాలో నటించిన అందరికీ ధన్యవాదాలు. అలాగే మా టెక్నీషియన్స్ ప్రకాష్, ప్రసాద్, భీమ్స్, కొరియోగ్రాఫర్స్, రైటర్స్ అందరికీ చాలా థ్యాంక్స్. నేను రెండుసార్లు భ్రమరాంబ థియేటర్‌కి వెళ్ళాను. ఫ్యామిలీ ఆడియన్స్, పిల్లలు చాలా ఎంజాయ్ చేస్తున్నారు. ఈ సినిమా టికెట్ రేట్లు అందరికీ అందుబాటులో ఉండే ధరల్లోనే ఉన్నాయి. తెలంగాణలో సింగిల్ స్క్రీన్స్ రూ. 175, మల్టీప్లెక్స్ రూ. 200, ఆంధ్రాలో సింగిల్ స్క్రీన్ రూ.195, మల్టీప్లెక్స్ రూ.250 ఉన్నాయి. అందరూ ఫ్యామిలీతో కలిసి వెళ్లి ఎంజాయ్ చేయండి' అని తెలిపారు. 'బిగినింగ్ నుంచి చివరి వరకు ప్రేక్షకులను నవ్వించాలనే ఉద్దేశంతో తీసిన సినిమా. మేము అనుకున్న టార్గెట్‌ని 100% రీచ్ అయ్యాం.

ఆడియన్స్ నాన్ స్టాప్‌గా నవ్వుతున్నారు. అన్ని పాత్రలు కూడా హిలేరియస్‌గా ఉన్నాయి. నా సినిమాలు ఫ్యామిలీ ఆడియన్స్ హ్యాపీగా చూడొచ్చు అని అంటారు. ఈ సినిమాతో ఆ ఆడియన్స్ డబుల్ అయ్యారు. ఈ సినిమా అందరికీ ఇంత బాగా నచ్చినందుకు చాలా ఆనందంగా ఉంది. ఆడియో బ్లాక్‌బస్టర్ అయిందంటే ఆ క్రెడిట్ అంతా భీమ్స్‌కి వెళుతుంది. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా నెక్స్ట్ లెవెల్ ఇచ్చారు' అని డైరెక్టర్ కిషోర్ తిరుమల చెప్పారు.

# నాగ బంధం నుంచి క్రేజీ బ్యూటీ పోస్టర్ రిలీజ్.




విరాట్‌కర్ణ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'నాగబంధం'. అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని కిషోర్ అన్నపురెడ్డి నిర్మిస్తున్నారు. నభా నటేష్, ఐశ్వర్యమీనన్, జగపతిబాబు తదితరులు నటిస్తున్న ఈ సినిమా పురాతన దేవాలయాలు, నిధుల అన్వేషణ నేపథ్యంలో ఒక పౌరాణిక యాక్షన్ అడ్వెంచర్ డ్రామాగా తెరకెక్కుతుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన అప్డేట్స్ అన్నీ మూవీ పై అంచనాలు పెంచగా..

తాజాగా క్రేజీ బ్యూటీ నభా నటేష్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. ఈ మేరకు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా.. 'రహస్యాలతో బంధించబడిన ప్రపంచంలో, ఆమె నమ్మకం విధిగా మారుతుంది.. నాగబంధం నుండి పార్వతిగా అందమైన నభా నటేష్‌ని పరిచయం చేస్తున్నాము.. ఈ సమ్మర్‌లో థియేటర్లలో పాన్-ఇండియా మూవీ నాగ బంధం విడుదల కానుంది' అని రాసుకొచ్చారు. ఇక పోస్టర్‌లో పార్వతి అనే పేరుకు తగ్గట్టుగానే నభా పార్వతీ దేవీలా ఉంది.

ఒంటినిండా నగలతో మహా రాణిని తలపిస్తుంది. ఇక పిట్టను ఎక్కడికి పోతున్నావు అన్నట్లుగా నభా సైగ చేస్తున్నది. ఆమె వెనక ఓ పెద్ద దేవాలయం, చెట్లూ వాటికి పూసిన పూలు, నెమలి అంతా చాలా డివోషనల్ వైబ్‌ను తెప్పిస్తున్నాయి. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## విజయ్‌కి మరో షాక్..



సుప్రీంకోర్టులోనూ విజయ్ జననాయగన్ సినిమాకు చుక్కెదురైంది. ఈ సినిమా సెన్సార్ సర్టిఫికెట్ జారీపై మద్రాస్ హైకోర్టు ఉత్వర్వులను చిత్ర నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ సుప్రీంకోర్టులో సవాల్ చేసిన సంగతి తెలిసిందే.కాగా ఈ పిటిషన్ ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్ ను ఆశ్రయించాలని ఆదేశించింది. ఈ నెల 20న విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని మద్రాస్ హైకోర్టు డివిజన్ బెంచ్ కు సుప్రీం ధర్మాసనం సూచించింది.

ఇదిలా ఉంటే జననాయగన్ సినిమా ఈ సంక్రాంతికి ముందే విడుదలకు సిద్ధం అవ్వగా సెన్సార్ సర్టిఫికెట్ జారీ చేయకపోవడంతో విడుదలకు బ్రేక్ పడింది. సినిమాలో రాజకీయ, సామాజిక, కులపరమైన కొన్ని వివాదాస్పద అంశాలు ఉన్నాయని, కొన్ని చోట్ల ఆడియోలను మ్యూట్ చేయాలని చిత్రయూనిట్ కు సెన్సార్ బోర్డు సూచించింది. దీంతో చిత్రయూనిట్ కోర్టును ఆశ్రయించగా అక్కడ సైతం అనుకూలంగా తీర్పు రాలేదు. తరవాత సుప్రీం కోర్టును ఆశ్రయించగా అక్కడ కూడా ఎదురుదెబ్బ తగలడంతో అభిమానులు తీవ్ర నిరాశ చెందుతున్నారు. విజయ్ చివరి సినిమా కావడంతో అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.

Edited, Published and Owned by **Ramancharla Srikanth** & Printed by **V. Raj Kumar** at **RK PRINTERS**, # 1-7-210/2, Kamala Nagar, Opp ECIL Bus Stop, ECIL, Hyderabad, Telangana - 500062 & Published from Sri Lakshmi Narsimha Colony, Flat No.106. Balaji Nagar, Kapra, Medchal Dist., Telangana - 500087. **RNI No.: TELTEL/2023/90269**. Editor: **RAMANCHARLA SRIKANTH**, Mob: **9963708331**, Email: telanganashaan331@gmail.com